ఏకాంతమైన గది. అందులో వరుసగా పేర్చబడిన టైపు మెషిన్లు. ఎన్నని తమ వేళ్లను అక్షరాలపై పరుగులు తీయించే లతలు. వాటిని ఓరగా పరికిస్తున్న కొన్ని తలలు. అందమైన అలంకారాలతో నిండిన ఆ గదిలో పరీక్షల్లో కూర్చునే విద్యార్థి గుండె దడలా, అధికారం ముందు అలమటించే పేదరికపు గుండె గుబులులా టకటకల రొద తాండవిస్తోంది! ఎవరిమట్టుకు వారు టైపు చేయడంలో నిమగ్నులైన ఆ గదిలో అందరినీ పరీక్షగా చూస్తున్న వ్యక్తి రాజశేఖరం.

ఒకప్పుడు—అంటే మూడేళ్ళ క్రితం—తనూ ఓ విద్యార్థిగా వచ్చినవాడే రాజశేఖరం. అప్పటికీ, ఇప్పటికీ మార్పు లేకపోయినా టైపు, షార్ట్‌హాండ్ పాసయి అదే ఇన్‌స్టిట్యూట్‌లో 'ఇన్‌స్ట్రక్టర్‌గా మారాడు రాజశేఖరం.

డబ్బుకోసం అలమటించే తన కుటుంబంలో ఈ చిన్న ఉద్యోగం వేణ్ణీళ్ళకు చన్నీళ్ళు తోడైనట్టైంది. కాని, తాను తన [illegible] పరిస్థితి [illegible] మంచి ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రయత్నించసాగాడు. రోజులు గడిచిపోతున్నా ఉద్యోగం వచ్చే సూచనలు కనుచూపు మేరలో కూడా కనిపించలేదు. ఎప్పుడూ ఎదురయ్యే నిరాశను జయించలేక మనసులోనే కుమిలిపోసాగాడు.

ఏవేవో ఆలోచనలతో వేడెక్కిపోయిన అతని మస్తిష్కంలో ఈ టైపుమెషిన్ల టకటకల రొద మరింత రోత కలిగిస్తోంది—ఆ వాతావరణం మీద. మరోసారి గదినంతా కలియజూశాడు. తను ఆ ఇన్‌స్టిట్యూట్‌లో చేరినప్పుడు ఓ పదిహేను, ఇరవై మెషిన్లు మాత్రమే ఉండేవి. కాని, అనతికాలంలోనే ఆ ఇరవైని మూడు పెట్లు హెచ్చవేసి కూర్చున్నారు ఆ ఇన్‌స్టిట్యూట్ మాస్టారు. కొద్ది కాలంలోనే అంత పేరు ప్రఖ్యాతులు పొందడానికి కారణాలు ఏమైనా ఉన్నాయా అంటే, కేవలం మాస్టారి నిరంతర కృషి, డబ్బుకన్నా విద్యార్థుల భవిష్యత్తు మీద, ఇన్‌స్టిట్యూట్ పేరు ప్రఖ్యాతుల మీద కేంద్రీకరింపబడిన అతని ఆశయం మాత్రమే! అందుకే మాస్టారు వద్దన్నా విద్యార్థులు ప్రతిమాలుకుని మరీ జాయినవుతారు ఆ ఇన్‌స్టిట్యూట్‌లో.

మాస్టారికి రాజశేఖరం అంటే ప్రత్యేకాభిప్రాయం ఉంది. అంతకుమించిన అభిమానమూ ఉంది. అందుకే అందని వరం లాంటి ఇన్‌స్ట్రక్టర్ ఉద్యోగం రాజశేఖరం పరమైంది.


బరువుగా శ్వాస పీల్చుకుని మళ్ళీ చుట్టూ కలియజూశాడు రాజశేఖరం. ప్రతి రోజూ ఈ వాతావరణం అలవాటైనదే అయినా, ఈ రోజు చాలా బోరుగా ఉంది శేఖరానికి. కరెక్ట్ చేయవలసిన పేపర్లు కూడా ఏమీ లేవు. పోనీ, పుస్తకం ఏదైనా చదువుదామని టేబుల్ పైన ఉన్న ఓ పుస్తకాన్ని తీశాడు. కానీ, అతని దృష్టి పుస్తకం మీద ఎంతోసేపు నిలవలేదు.

ఏమీ తోచడం లేదు!

చాలా చిరాకనిపించింది!



సుస్మితా రమణమూర్తి



బింబ ప్రతిబింబాలు

ఫోటో—ఎస్. ఎస్. సౌందరరాజన్ (తిరుచ్చి-14)

ప్రక్కనున్న గదిలోంచి మాస్టారి గొంతు ఖంగుమని వినిపిస్తూంది. పర్మిషన్ అడిగి పోదామనుకుంటే మాస్టారు షార్ట్‌హాండ్ డిక్టేషన్‌లో ఉన్నట్టున్నారు. డిస్టర్బ్ చేయడం ఎందుకులే అనుకుని తన ఆలోచనకి స్వస్తి చెప్పాడు.

ఏమీ తోచక కిటికీలోంచి పైకి చూస్తూండిపోయాడు.

సముద్రంలో ఉవ్వెత్తున లేస్తున్న కెరటాలను చూసి అనుకున్నాడు:

'వీటి జీవన పరిమితి కొన్ని క్షణాలే అయినా, ఎంత అందంగా ఉన్నాయి!

అందుకేనేమో ఈ ఎగిరిపాటు!?'

అవును, నిజమే! వాటి జీవన పరిమితి కొన్ని క్షణాలే అయినా, అవి పైకి లేచినప్పుడు ఎంతో అందంగా, ఉంటాయి! ఎంతో ఆనందాన్నిస్తాయి! కానీ ... అవి పెళుసులు పెళుసులుగా విరిగి ఒడ్డు తాకి నిర్జీవంగా వెనక్కి పోతాయి. వాటినే చూస్తూంటే జాలివేస్తుంది. అన లీ సృష్టిలోనే ఇంత అందంగా ఉండి ఇతరులకు ఆనందాన్నిచ్చే వాటికి అల్పాయువు ప్రసాదిస్తాడు ఆ భగవంతుడు!

రాజశేఖరం తన దృష్టిని ప్రక్కకు మరల్చాడు. చురుగ్గా సాగిపోతూంది ఔటర్ హార్బర్ ప్రాజెక్ట్ నిర్మాణం.

'అలనాడు శ్రీరామచంద్రుడు సీతాన్వేషణకోసం వానరుల సహాయంతో సముద్రంలో వారధి నిర్మించాడని పుస్తకాల్లో చదివాం! కానీ, ఈ నాడు మనుష్యులే సముద్రంపై వారధి కడుతున్నారు—ఔటర్ హార్బర్‌కోసం!' అనుకున్నాడు రాజశేఖరం.

కొన్ని లారీలు దుమ్ము రేపుకుంటూ పెద్ద పెద్ద బండల్ని తీసుకుపోతున్నాయి! వాటిని పెద్ద పెద్ద క్రేన్‌ల సహాయంతో సముద్రంలో వేస్తున్నారు.

'ఈ ఔటర్ హార్బర్ నిర్మాణం పూర్తయిందంటే నాలాంటి వారికి ఉద్యోగాలు వస్తాయి కదా!' అని సంతోషించాడు రాజశేఖరం.

అలా ఆలోచనా ప్రవంతిలో కొట్టుకుపోతున్న రాజశేఖరానికి మాస్టారి పిలుపు వినిపించలేదు.

"శేఖర్! ఏమి టంత పరధ్యానంగా ఉన్నావు?" అన్న మాస్టారి మూడవ ప్రశ్నకి ఆత నీ లోకంలోకి వచ్చాడు.

నవ్వుతూ కనిపించాడు మాస్టారు ఎదురుగా ఉన్న కుర్చీలో.

"ఏమిటి, శేఖర్! ఈ రోజు చాలా డల్‌గా కనిపిస్తున్నావు?"

అతని పరామర్శలో అనిర్వచనీయమైన ఆప్యాయత తొణికిసలాడుతూంది—

"ఏమీ లేదండీ!..." తడబడుతూ అన్నాడు శేఖర్!

"నాకు తెలిసిన ఓ కంపెనీలో స్టెనో వేకెన్సీ ఒక టుంది. ఆ కంపెనీ మేనేజర్ నాకు క్లోజ్ ఫ్రెండ్! నేను అడిగితే కాదనరు" అన్నారు మాస్టారు శేఖర్ కేసి చూస్తూ.

శేఖర్ కళ్ళు ఆనందంతో మెరిశాయి, మాస్టారు తన కీ అవకాశం తప్పకుండా ఇస్తారు కదా అని!

"శేఖర్! ఇదిగో—ఆ కంపెనీ అడ్రసు. ఎందుకైనా మంచిది ఓ లెటరు కూడా రాసిస్తాను తీసుకుని వెళ్ళు" అని ఒక ఉత్తరం అప్పటి కప్పుడు రాసి ఇచ్చారు శేఖర్‌కి.

శేఖర్ మనస్సు ఆనందంతో నిండితే, కళ్ళు కృతజ్ఞతతో మెరిశాయి! కనుకొంకుల్లోంచి ఓ రెండు నీటి చుక్కలు పైకొచ్చాయి 'ఎవరీ మహానుభావుడు?' అని చూడ్డానికి. ప్రతిచోటా విలయ తాండవం చేస్తున్న రికమెండేషనే ఇక్కడా విజయ విహారం చేస్తూందని తెలుసుకుని క్రిందకి రాలిపోయాయి.

మాస్టారి కెలా కృతజ్ఞత తెలియజేయాలో అర్థం కాక రెండు చేతులూ జోడించి, "సార్! మీ మేలు ఈ జన్మలో మరిచిపోలేను" అన్నాడు శేఖర్—

"రేపు ఉదయం వెళ్ళి మేనేజర్‌కి కనిపించు. నేను పంపించినట్లు చెప్పు. నే నిచ్చిన ఉత్తరం చూపించు. నీకు తప్పకుండా ఉద్యోగం వస్తుంది." అభయమిచ్చారు మాస్టారు.

* *

మరునాడు ఉదయం మాస్టారు చెప్పినట్లు ఆ కంపెనీ మేనేజర్ని కలిశాడు శేఖర్! మొదట సీరియస్‌గా ఉన్నా మేనేజర్ ముఖం లెటర్ చూసిన తరవాత ప్రశాంతంగా మారిపోయింది. యాథాలాపంగా సర్టిఫికేట్లు ఒకసారి చూసి, ఆ రోజే అప్పాయింట్‌మెంట్ ఆర్డరు ఇచ్చారు.

శేఖర్ ఆనందానికి అవధు లేకపోయాయి. శ్రద్ధగా రోజూ ఆఫీసుకి

(తరువాయి 37 వ పేజీలో)

గ్గి వచ్చాన్నాడు. ఈ ఉద్యోగం చేస్తూ, సాయంత్రంవేళ ఇన్స్టిట్యూట్‌కి కూడా వెళ్ళ మొన్నాడు.

ఒక రోజు - ఆదివారం ట్రైమ్ వరిగ్గా కూర్చుని పేపరు చదువు కుంటున్నాడు శేఖర్!

"సార్! సార్! ఒక్కసారి పేపరు ఇస్తారా? చూసి మళ్ళీ ఒక్క నిమిషంలో ఇచ్చేస్తాం!" అంటూ ఎవరో ఇద్దరు ముగ్గురు ప్రాధేయపూర్వకంగా అడుగు తున్నారు. శేఖర్ వాళ్ళకేసి చూశాడు.

'వీళ్ళని ఇదివరకెప్పుడూ చూసినట్లు లేదే? ఎవరు వీళ్ళు! ?' అనుకున్నాడు మనస్సులోనే.

"సార్! హెడ్ లైన్స్ చూసి ఇచ్చేస్తాం! ప్లీజ్!" మరోసారి రిక్వెస్ట్!

అప్రయత్నంగా పేపర్ని వాళ్ళ చేతుల్లో ఉంచాడు శేఖర్.

ఆత్రంగా పేజీలు తిరగేసి, వాళ్ళలో వాళ్ళు ఏవో గొణుక్కుని, పేపర్ తిరిగి ఇచ్చేసి 'థాంక్స్' చెప్పి వెళ్ళిపోయారు— ఎదురుగా ఉన్న చిన్న మర్రిచెట్టు క్రిందఉన్న పెద్ద గుంపులోకి.

శేఖర్ కేమీ బోధపడలేదు. వింతగా మర్రిచెట్టు క్రింద ఉన్న గుంపుకేసి చూస్తూ, 'ఎవరు వీళ్ళంతా?' అని మరోసారి తనకే తాను ప్రశ్నించుకున్నాడు. 'ఇంటర్వ్యూ కాండిడేట్లేమో!?— తను పనిచేస్తున్న ఈ కంపెనీకి ఇంటర్వ్యూకి వచ్చారేమో? అసలు తనకు ఈ రోజు ఎవరికీ ఇంటర్వ్యూ ఉన్నట్లు కూడా తెలియదే!! అయినా ఏ మనిషి నొచ్చిందని - ఇంకా రిక్రూట్ చేసుకోవడానికి? ఇప్పుడున్న వారికే సరిగా పని లేదు. మరెందుకు వీళ్ళని పిలిచినట్లు? బహుశా వీళ్ళు ఇంటర్వ్యూకొచ్చి ఉండరు! మరేదో పనిమీద వచ్చి ఉంటారు.' ఒకదాని తరువాత ఒకటిగా దండెత్తి, జవాబు దొరకక నిరాశగా పారిపోయాయి ప్రశ్నలు.

'పోనీ, హెడ్ క్లార్క్ గారొచ్చిన తరువాత అడిగి తెలుసుకోవచ్చులే!' అని సమాధానపడ్డాడు.

సమయం రెండు గంట అయింది. మెల్లగా లేచి బద్ధకం తీర్చుకుని కాగితాల మధ్య కార్బన్లు ఇరికించి, వాటిని టైపు మెషిన్‌లోకి దూర్చాడు. ఉదయం మేనేజరుగారు ఇచ్చిన డిక్టేషన్ని కొట్టడానికి ఉపక్రమించాడు.

మానేజర్‌గారు, హెడ్‌క్లార్క్‌గారు అప్పుడే ప్రవేశించారు.

"శేఖర్! కాల్ దోజ్ కాండిడేట్స్ అండ్ సెండ్ వన్ బై వన్." ఆర్డరు జారీ చేసి మేనేజరుగారు తన రూమ్‌లోకి వెళ్ళిపోయారు.

"రాజారావుగారూ! ఏమిటిదంతా? మన కంపెనీలో రిక్రూట్‌మెంట్ ఏమైనా ఉందా? నా కింతవరకూ తెలియనే లేదే! ?" గబగబా అడిగేశాడు హెడ్ క్లార్క్‌ని సందేహ నివృత్తికోసం శేఖర్!

"ఆ సంగతి తరవాత చెప్తానుగానీ, ఆ మర్రిచెట్టు క్రిందున్న వారందరినీ పిలిచి ఒక్కొక్కర్నీ లోనికి పంపించు.' హెడ్ క్లార్క్ రాజశేఖరాన్ని సమాధానం లేకుండానే అర్జెంట్ ఫైల్స్‌లో ఇరుక్కుపోయారు.

హెడ్‌క్లార్క్ చెప్పినట్లు రాజశేఖరం అందరినీ లోపలికి పిలిచి, వరండాలో ఉన్న బల్లపై కూర్చోమన్నాడు. మేనేజర్ రూమ్‌లోకి వెళ్ళి, 'సార్! వాళ్ళని పంపించనా? ..." అని వినయంగా అడిగాడు.

"ఎస్! ..." అన్నట్లుగా బుర్ర ఊపారు మేనేజర్.

హెడ్‌క్లార్క్ ఇచ్చిన లిస్ట్ ప్రకారం ఒక్కొక్కర్నీ లోనికి పంపిస్తున్నాడు శేఖర్. ఏదేసి నిమిషాల్లో ఒక్కొక్కర్నీ ఇంటర్వ్యూ చేసి పంపించేస్తున్నారు మేనేజర్.

లోనికి వెళ్ళేటప్పుడు చురుగ్గా వెళ్ళిన వాళ్ళు, బయటికి వాలిపోయిన వదనాలతో వస్తున్నారు ఒక్కొక్కరూ.

గంటన్నరలో అందరికీ ఇంటర్వ్యూ అయిందనిపించారు మేనేజర్.

మేనేజర్ తన రూమ్‌లోంచి బయటికి వచ్చి, అనవసరం లేని ఉన్న కాండిడేట్స్‌ని ఉద్దేశించి, "మీ రంతా వెళ్ళిపోవచ్చు. సెలక్టైన వారికి ఇంటికి ఇంటిమేషన్ పంపిస్తాం!" అని చెప్పి అందరినీ పంపించేశారు.

అందరూ వెళ్ళిపోయిన తరవాత మేనేజర్ తన రూమ్‌లోకి వెళ్ళిపోయారు. అయిదు నిమిషాల తరవాత రూమ్‌లోంచి బెల్ వినిపించింది.

అది రాజశేఖరానికి పిలుపు. పుస్తకం, పెన్సిలు ఆత్రంగా తీసుకుని మేనేజర్ దగ్గరకు పరిగెత్తాడు.

మేనేజర్ ముఖం గంభీరంగా కనిపించింది శేఖర్‌కి.

"సిట్‌డౌన్! . టు ది ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసర్! ది సీజ్ టు ఇన్‌ఫాం యూ దట్ నన్ ఆఫ్ ది కాండిడేట్స్ వజ్ ఫౌండ్ సూటబుల్ ..." చెపుతున్నది గబగబా బరికేసి బయటపడ్డాడు శేఖర్!

లెటర్ టైప్ చేసి, సంతకం చేయించి, డిస్పాచ్ చేసి, తన పని అయిందనిపించుకుని తీరిగ్గా కూర్చున్నాడు శేఖర్!



అప్పటికే అయిదయింది సమయం. అందరూ హడావిడిగా తయారవుతున్నారు - ఇంటికి వెళ్ళడానికి. త్వరగా తనూ టైప్ మిషన్‌కి కవర్ వేసి రావాలని పాలులో కలిసి ఇంటికి బయలుదేరాడు శేఖర్.

తనను ఇంతవరకు పీకుతున్న సందేహానికి సమాధానం దొరకక సతమతమవుతున్నాడు శేఖర్!

అందుకే మరోసారి అడిగేశాడు హెడ్ క్లార్క్‌ని: "సార్! ఇందాక చెపుతా నన్నారు కదా! ఆ కాండిడేట్స్‌ని ఈ రోజు ఎందుకు పిలిచారు?. . . ఏ కంపెనీలో వేకెన్సీ ఉన్నట్లు కనిపించదే?"

శేఖర్ని హెడ్‌క్లార్క్ ఓ మారు చూసి ముసిముసి నవ్వులు నవ్వుతున్నారు.

"శేఖర్! నిజంగా నీ కేమీ తెలియదా? ఆఫ్‌కోర్స్, నువ్వు రాకముందే అభ్యర్థుల కోసం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌కి రాశాం! సరిగ్గా వారం రోజుల క్రితం మీ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ గారి నుంచి ఫోన్ వాకటి వచ్చింది — నీ గురించే! తప్పకుండా ఈ కంపెనీలో ఉన్న వేకెన్సీని నీ కెలాగైనా ఇవ్వాలన్నారు మీ ప్రిన్సిపాల్ గారు.

"కానీ, అప్పటికే ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌వాళ్ళు తాము అభ్యర్థులను పంపిస్తున్నామని, ఆ అభ్యర్థులకు ఇంటిమేషన్లు పంపించినట్లు రాస్తూ, ఆ అభ్యర్థుల లిస్టు కూడా ఒకటి ఆఫీసుకి పంపించారు. అటువంటి పరిస్థితుల్లో కాండిడేట్స్‌ని వద్దని రెఫ్యూజ్ చేస్తే, అభ్యర్థులను నిరాశ పరిచిన వాళ్ళమౌతాం! పైగా, రికమెండేషన్‌తో రిక్రూట్‌మెంట్ చేస్తున్నామని తెలిస్తే, పది మందికి కంపెనీమీద దురభిప్రాయం ఏర్పడుతుంది. అందుకే మీ మాస్టారుగారి కోరిక తోసెయ్యకుండా, ఎవరికీ ఏమీ వంటి అనుమానం రాకుండా ఇలా చేయవలసి వచ్చింది. వాళ్ళొచ్చింది నీ విప్పుడు చేస్తున్న ఉద్యోగానికే! తెల్సిందా!" అని ధర్మసూక్ష్మాన్ని వివరించారు హెడ్ క్లార్క్ రాజారావుగారు.

నిశ్చేష్టుడైపోయాడు రాజశేఖరం!

'దరిద్రంతో క్రుంగిపోతున్న తన లాంటి నిరుద్యోగి మందిలో ఏ కొందరికో చిన్న ఆశాదీపం లాంటి ఈ ఇంటర్వ్యూ కార్డు కేవలం 'కంటితుడుపు' కోసం పంపబడిన బ్లాంటింగ్ పేపర్ని గ్రహించలేకపోయారు పాపం, అభ్యర్థులు!' అని మనసులో అనుకుంటూ ఇంటి ముఖం పట్టాడు రాజశేఖరం! *